క్లుప్తంగా

పనులకు భూమిపూజ

భైంసారూరల్: మన ఊరు–మన బడిలో భాగంగా మండలంలోని వానల్‌పాడ్‌ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనుల కు గురువారం ఎంపీపీ కల్పన భూమిపూజ చే శారు. మంజూరైన రూ.45లక్షలతో పాఠశాలలో రెండు అదనపు గదుల నిర్మాణం, మరమ్మతులు చేపడుతామన్నారు. సర్పంచు రాజన్న, ఈశ్వర్, రాంకుమార్, గణేశ్, ముత్యంరెడ్డి, రాహుల్, ప్రధానోపాధ్యాయులు గోపాల్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



వేడుకకు హాజరైన భక్తులు

మామడ: మండలంలోని పొన్కల్ నాగదేవతాలయం వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఏటా వసంత పంచమి రోజున జరిపించే వేడుకలో గ్రామానికే చెందిన అల్లాడి నర్సయ్య భక్తులకు అన్నదానం చేసేందుకు రూ.50వేలను విరాళంగా ఆలయ కమిటీకి అందించారు. ఆరేపల్లికి చెందిన చిక్యాల మహేందర్‌రావ్ ఆలయానికి కిలో వెండి కిరీటం అందజేశారు. వేలంపాటలో రవీందర్‌రెడ్డి రూ.ఆరు వేలకు లడ్డూ దక్కించుకున్నాడు. అర్చకుడు రవి ఆలయ విశిష్టతను భక్తులకు వివరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

నర్సాపూర్(జి): లోకేశ్వరం మండలం కనకాపూర్‌లో ఈనెల29న నిర్వహించే బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి అంబేడ్కర్ మనవడు భీంరావ్ యశ్వంత్‌రావ్ హాజరవుతున్నారని.. ప్రజలు, దళిత సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దళిత సంఘం నాయకులు గుండోళ్ల దత్తురాం, కమలాకర్, నరేందర్, గంగారాం, మధు, భూమన్న, అనిల్ పాల్గొన్నారు.

భక్తిమార్గంలో నడవాలి

తానూరు: ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలని మహారాష్ట్రలోని వస్మత్ తాలుకాకు చెందిన యోగేశ్ మహారాజ్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో అఖండ హరినామ సప్తాహంలో నిర్వహించిన కీర్తన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చెడువ్యసనాలు వీడాలన్నారు. సప్తాహం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిబ్బందికి యూనిఫాం పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బందికి గురువారం ఎమ్మెల్యే రేఖానాయక్ యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్, సత్యం, శ్రీనివాస్, సంతోశ్, సురేశ్, అమానుల్లాఖాన్, శంకర్, కిశోర్, తదితరులు ఉన్నారు.

అక్రమ బదిలీలను అరికట్టాలి

కడెం: ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాజేశ్‌నాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యాశాఖలో బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల కాకముందే రంగారెడ్డి జిల్లాలో కొందరు ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేశారన్నారు. ఇలాంటి అక్రమ బదిలీలను ఆపకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలల్లో ఏర్పాట్లు చేయాలి

భైంసాటౌన్: పరీక్ష పే చర్చలో భాగంగా పరీక్షలంటే విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు శుక్రవారం ఉదయం ప్రధాని మోదీ వర్చువల్‌గా మాట్లాడతారని కార్యక్రమ జిల్లా కన్వీనర్ తాలోడ్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లో ఎల్ఈడీటీవీల్లో ప్రధాని ప్రసంగం విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

వేదిక నిర్మించిన దాతకు సన్మానం



రామును సన్మానిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: సోన్ మండలంలోని న్యూవెల్మల్–బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.1.40లక్షలతో వేదిక నిర్మించిన న్యూవెల్మల్‌కే చెందిన బంటిపులి రామును సన్మానించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాముకు మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌లు అంకం గంగామణి, హరిత, ఎంపీటీసీ నాగయ్య, పాఠశాల చైర్మన్ అంకం గణేశ్, ఉపసర్పంచ్ స్వామి నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు

కడెం: మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన యూత్ జట్టుకు సర్పంచ్ బానవత్‌బేబీ రూ.మూడు వేలు, రన్నరప్‌కు రూ.1500, ఎల్లర్స్ విజేతకు ఉప సర్పంచ్ ముడికె మల్లేశ్ రూ.వెయ్యి అందజేశారు. ఎంపీటీసీ మల్లేశ్, తదితరులు ఉన్నారు.



నిర్మల్‌లోని బీజేపీ కార్యాలయంలో..



భైంసాలో విద్యార్థుల ప్రదర్శన



కుంటాలలో ఎంపీపీ గజ్జారాం, నాయకులు



కుభీర్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీబాయి

ఊరూరా జెండా పండుగ

జిల్లా వ్యాప్తంగా గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలతోపాటు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఆమ్ఆద్మీ, వైఎస్సార్‌టీపీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల నాయకులు జాతీయజెండా ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భైంసాలో కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి జడ్జి అ జయ్‌కుమార్, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ కిరణ్‌ఖారె, భైంసా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవికుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ దేవేందర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఖానాపూర్ క్యాంపు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద జరిగిన జెండా విష్కరణలో ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో సాయిరాం, జెడ్పీ కార్యాలయంలో సీఈవో సుధీర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్, నేతలు



నిర్మల్‌లో జెండా ఎగురవేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి, పక్కన అధికారులు



భైంసాలో జెండావందనం చేస్తున్న ఏఎస్పీ కిరణ్‌ఖారె, సీఐ, ఎస్సైలు



లోకేశ్వరంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సరిత, అధికారులు, నాయకులు



నిర్మల్‌లోని అల్ఫోర్స్‌లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



లక్ష్మణచాంద జ్యోతిబాపూలే పాఠశాలలో..



సారంగపూర్: మహనీయుల వేషధారణలో పిల్లలు



వేడుకల్లో పాల్గొన్న సోన్ ఎంపీపీ మానసరెడ్డి



భైంసా కోర్టు ఆవరణలో జడ్జి అజయ్‌కుమార్



నిర్మల్‌లో పాల్గొన్న వైఎస్సార్‌టీపీ నాయకులు



తానూరు: ఎల్విలో పాఠశాల విద్యార్థుల ర్యాలీ



భైంసారూరల్: వందనం చేస్తున్న ఎంపీపీ కల్పన



నర్సాపూర్(జి)లో తహసీల్దార్ శ్రీకాంత్..

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	15
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	50
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : వీరసింహారెడ్డి
నారాయణ : పఠాన్
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య

బహుమతులు ప్రదానం

ఖానాపూర్: పట్టణంలోని ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఈనెల 22న రాజ్యాంగంపై నిర్వహించిన క్విజ్‌పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. పట్టణానికి చెందిన సాగర్, జీవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో ప్రథమ బహుమతి జె.శివచరణ్, సుభాశ్, ద్వితీయ బహుమతి ప్రజ్ఞ, అన్నపూర్ణ, తృతీయ బహుమతి తులసి గెలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక పాతబస్టాండ్ వద్ద బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, కావలి సంతోష్, శంకర్, అశోక్, రాజేశ్వర్, రమేశ్ పాల్గొన్నారు.

పనులకు భూమిపూజ

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవన ఆధునీకరణ పనులకు ఎంపీపీ పద్మ భూమిపూజ చేశారు. మండల ప్రెస్‌క్లబ్‌కు ఇటీవల తహసీల్దార్ కార్యాలయం పక్కన మోడల్ హౌస్ కేటాయించారు. గురువారం భవన ఆధునీకరణ పనులకు ఎంపీపీ ప్రారంభించారు. ఇందులో జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో మోహన్, డీటీ గంగాధర్, ఎంపీవో నసీరుద్దీన్, సర్పంచ్ ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
- చిన్నారులకు అక్షరాభ్యాసాలు

నిర్మల్‌రూరల్: సరస్వతీదేవి పుట్టినరోజుగా భావించే వసంతపంచమి కావడంతో గురువారం జిల్లావ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అక్షరభ్యాసాలు నిర్వహించారు. ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కుభీర్: మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో గాయత్రి హోమం నిర్వహించి 28 మంది చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. పాఠశాల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధానాచార్యులు హన్మాండ్లు, కమిటీ సభ్యులు లింగన్న, బాబు, నిఖిల్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రామకృష్ణ పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయం, కుంటాల శ్రీకృష్ణ ఆలయంలో వసంత పంచమి వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

లక్ష్మణచాంద: సరస్వతీదేవి పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో వసంత పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.



నిర్మల్‌రూరల్: అక్కాపూర్ పాఠశాలలో..

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం గాయత్రి యజ్ఞం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 84 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినట్లు ప్రధానోపాధ్యాయుడు సారథిరాజు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధర్మపురి, సుదర్శన్, ప్రాంత సంగీత ప్రముఖ్ మెట్పోల్ల సాయినాథ్, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని అరవింద పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతీ తివారి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముధోల్ శిశుమందిర్ పాఠశాలలో..



కుంటాల శ్రీకృష్ణుడి ఆలయంలో..

ప్రోత్సాహక బహుమతులు అందజేత

మామడ: మండలంలోని దిమ్మదుర్తి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని తోపారపు రమ్య చదువులో ప్రతిభ కనబర్చింది. ఈనేపథ్యంలో గ్రామానికే చెందిన కొరిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి.. గురువారం పాఠశాలలో విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందించారు. చదువులో ప్రతిభ కనబరిస్తే ఏటా పురస్కారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, అశన్న, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చించోలి(బి)లో..

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శృతిజరాణి గతేడాది పదోతరగతిలో 9.2 జీపీఏ సాధించింది. గణతంత్ర వేడుకల్లో గురువారం బీజేవైఎం స్టడీ సర్కిల్ స్టేట్ కన్వీనర్ కుమ్మరి వెంకటేశ్.. విద్యార్థినికి రూ.ఐదు వేల ప్రోత్సాహక బహుమతి అందజేశారు. రహ్మత్, ప్రధానోపాధ్యాయురాలు విజయ, సర్పంచ్ లక్ష్మీరమేశ్, ఎస్ఎంసీ చైర్మన్ సురేశ్, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



దిమ్మదుర్తిలో మెమొంటో అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

విశ్రాంత డ్రైవర్ ఉదారత

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన బస్టాండ్ సమీపంలో ప్రయాణికులు కూర్చొనేందుకు ఓ విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ చెట్టు వద్ద గద్దె నిర్మించాడు. ఇక్కడ స్టేజి వద్ద బస్సు కోసం ఎదురుచూస్తూ ప్రజలు నిల్చొని ఇబ్బంది పడటాన్ని గమనించిన ఇబ్రంనాయక్ సొంత ఖర్చులు రూ.20వేలతో గద్దె నిర్మించి ఉదారత చాటాడు. ఈసందర్భంగా స్థానికులు ఇబ్రంనాయక్‌ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు.



రోడ్డు పక్కన నిర్మించిన గద్దె వద్ద ఇబ్రంనాయక్

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

కుంటాల: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కుంటాల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి అంతర్రాష్ట్ర(డబుల్స్) బ్యాడ్మింటన్ పోటీలను నిర్వాహకులు ప్రారంభించారు. ఈ టోర్నీలో 32 జట్లు తలపడనున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, వెంకటేశ్, నిర్వాహకులు రాజశేఖర్, జుట్టు నవీన్, ముత్యం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ ప్రారంభం

సారంగపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘీక శాస్త్ర ల్యాబ్‌ను గురువారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు సమయం వృథా చేయకుండా ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజర్ శ్రీనివాస్‌రెడ్డి,అయిటి చందు,రాజ్‌మహ్మద్,నర్సారెడ్డి,మాధవరావ్, ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ఖానాపూర్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పోచమ్మకు చలిబోనాలను సమర్పించారు. గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి పూజలు చేయడం ఆనవాయితీ అని మహిళలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

భీం ఆశయ స్ఫూర్తితో ముందుకుసాగాలి

- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

మామడ: ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కుమురం భీం ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొరిటికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన భీం విగ్రహావిష్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. డీసీసీ అధ్యక్షుడు డి.ముత్యంరెడ్డి, బాపురెడ్డి, చిన్నారెడ్డి, భీమన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

జోడో యాత్ర ప్రారంభం..

భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా హాథ్ సే హాథ్ జోడో యాత్రను మండలంలోని కొరిటికల్ గ్రామంలో గురువారం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ముత్యంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాపురెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్‌లో పూసాల లక్ష్మణ్ అనారోగ్యం బారిన పడగా, లక్ష్మణచాందకు చెందిన బ్రహ్మదండి ముత్తన్న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే మండల కేంద్రానికే చెందిన ఎల్లారెడ్డి తల్లి మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మహేశ్వర్ పరామర్శించారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, చిన్నయ్య, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొరిటికల్‌లో భీం విగ్రహం ఆవిష్కరిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

మున్నూరుకాపులను ఆదుకుంటాం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- సంఘ భవనం ప్రారంభం

లోకేశ్వరం: మున్నూరుకాపు కులస్తులను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మున్నూరుకాపు సంఘం కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే, తాలుక మున్నూకాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేశ్ కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడారు. మున్నూరుకాపు సంఘ కల్యాణ మండపానికి రూ.నాలుగు లక్షల నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పెర కృష్ణ, బీజేపీ నాయకుడు రామారావు పటేల్, మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు మంద లింగన్న, సర్పంచ్ గంటాగారి రమణారెడ్డి, ఎంపీటీసీ ఇంద్ర, సర్పంచ్ నరేశ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

సన్మానం

సారంగపూర్: అనారోగ్యంతో ఏడాదిపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన జామ్ సర్పంచ్ మహిపాల్ మురళీకృష్ణను వార్డు సభ్యులు సన్మానించారు. అనంతరం వారంతా జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.